విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

మత్స్యకారుల అభివృద్ధికి కృషి : ఎంపీ బాలసౌరి

విశాలాంధ్ర-చల్లపల్లి : మత్స్యకారుల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు బందరు ఎంపీ వల్లభనేని బాలసౌరి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుతో కలిసి నడకుదురులో రూ.9.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎంపీ ప్రారంభించారు. రూ.15 లక్షలతో మత్స్యకార భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. మత్స్యకార గ్రామాల్లో మత్స్యకారుల సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామనీ, బందరు పార్లమెంటు పరిధిలో రూ.10కోట్లతో అన్ని వర్గాల వారికీ కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకార యువత డీప్ సీ లోకి వెళ్లి ఖరీదైన మత్స్యసంపద తెచ్చి లాభాలు పొందే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ. ఐదు కోట్ల సీఎస్ఆర్ నిధులతో జెట్టీల నిర్మాణం, వలలు మంజూరు, మత్స్యసంపద ఎండబెట్టుకునేందుకు ఫ్లాట్ఫారంల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. సర్పంచ్ గొరిపర్తి సురేష్బాబు అధ్యక్షతన జరిగిన ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో సిహెచ్.చినరాట్నాలు, పీఆర్ డీఈ బండారు వెంకటేశ్వరరావు, ఏఈ బొప్పన వెంకటేశ్వరరావు, వైసీపీ కన్వీనర్ శీరం నాని, సర్పంచ్లు, ఎంపీటీసీలు, సొసైటీ ఛైర్పర్సన్లు పాల్గొన్నారు.

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 5 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన చేపట్టడంతో మూతపడ్డాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాల ద్వారా అంగన్‌వాడీలను నడిపించేందుకు చొరవ తీసుకోవడంతో పలు ప్రాంతాల్లో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులకొట్టి వినియోగంలోనికి తీసుకువచ్చారు. వాలంటీర్లు, అంగన్‌వాడీ చిన్నారుల ఆలన పాలన చూసుకుంటూ ఉండగా, వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాల్లో వీరికి మధ్యాహ్నం పౌష్టికాహారాన్ని అందచేస్తున్నారు. చిన్నారుల తల్లిదండ్రులు మాత్రం అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించి త్వరగా విధులలో హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రూ.1.58 కోట్లతో
ఇంటింటికి కుళాయిలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- మండలంలోని నాగేశ్వరరావుపేట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి జల జీవన్ మిషన్ కింద సచివాలయ పరిధిలో నాగేశ్వరరావుపేటకు రూ.49.50 లక్షలు, జానకిరాంపురంకు రూ.29.70 లక్షలు, లక్ష్మి నారాయణపురంకు రూ.39.60 లక్షలు, గార్లకుంటకు రూ.39.60 లక్షలు మొత్తం రూ.1.58 కోట్లతో త్వరలో ప్రతి ఇంటికి కుళాయిలు మంజూరు చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు. మండలం నాగేశ్వరరావుపేట సచివాలయ పరిధిలో నాగేశ్వరరావుపేట, జానకిరాంపురం, లక్ష్మీనారాయణపురం, గార్లకుంటలలో శనివారం పర్యటించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల క్రింద పొందిన లబ్ది వివరించి, ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తు ఎంతో మంచి చేస్తున్న జగనన్నకు మద్దతు తెలపాలని మంత్రి కోరారు. నాగేశ్వరరావు పేట గ్రామ సచివాలయ పరిధిలో 440 మందికి ప్రతి నెల 1వ తేదీన రూ.4.34 కోట్ల పింఛన్ల మొత్తం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో 240 మందికి జగనన్న అమ్మఒడి కింద రూ.1.10 కోట్లు, 199 మంది లబ్ధిదారులకు వైయస్సార్ చేయూత పథకంలో రూ.87.56 లక్షలు, 513 మంది సభ్యులకు వైయస్సార్ ఆసరా కింద రూ.1.72 కోట్లు, రైతు భరోసా క్రింద 294 మంది రైతులకు 1.40 కోట్లు, 171 మంది రైతులకు 12.00 లక్షల సున్నా వడ్డీ రుణాలు, 153 మందికి జగనన్న విద్యా దీవెన, 116 మందికి జగనన్న వసతి దీవెన, 63 మందికి కాపు నేస్తం తదితర పథకాల కింద నాలుగున్నర ఏళ్ళలో ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) కింద లబ్ది చేకూర్చినట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయ సహాయకురాలు ఇప్పటికే పంట నష్టం నమోదు చేశామని మంత్రికి తెలుపగా, ప్రభుత్వం వంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 6,800 రూపాయల

ఇన్పుట్ సబ్సిడీతో పాటు 80% సబ్సిడీతో మినుము విత్తనాలు, పంటల భీమా ప్రభుత్వం అందిస్తుందని, రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ వెలివెల చినబాబు, వైస్ ఎంపీపీ వడిమి చిన్నారి బాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్, ఎంపీటీసీ తిరుపతమ్మ, ఎంపీడీవో స్వర్ణభారతి, తహశీల్దార్ సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, హౌసింగ్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-మచిలీపట్నం : అంగన్వాడి కార్యకర్తలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో జగన్మోహన్‌రెడ్డికి అంగన్వాడి కార్యకర్తలే తగిన బుద్ధి చెబుతారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం స్థానిక ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీ కార్యకర్తలు 5 రోజుల నుండి నిరసన చేస్తున్నారు. అంగన్వాడి కార్యకర్తలకు మద్దతిచ్చి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, అంగన్వాడీలపై కక్ష కట్టడం దుర్మార్గంఅన్నారు. రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబీ రాణి, జిల్లా అధ్యక్షురాలు రమ, రెజీనా, మచిలీపట్నం మండల పార్టీ అధ్యక్షులు కుంచే దుర్గాప్రసాద్ నాని,పివి ఫణి కుమార్, సులోచన, నీరజ, పాలపర్తి పద్మజ, మచిలీపట్నం మండల అంగనవాడి యూనియన్ అధ్యక్షురాలు మోదుగుమూడి దుర్గ,జొన్నలగడ్డ విజయలక్ష్మి, మద్దాల లక్ష్మీ నాంచారమ్మ, మాపూల్లమ్మ, ముంతాజ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీలకి ఇచ్చిన హామీలని నెరవేర్చాలి

విశాలాంధ్ర-గన్నవరం : అంగన్వాడీలకు సియం జగన్మోహనరెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్సీ కె లక్ష్మణరావు అన్నారు. గన్నవరం సి డీపీఓ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె 4వ రోజున ఎమ్మెల్సీ లక్ష్మణరావు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామిలు అమలు చేయలని శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడటం హేయమేన చర్య అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు ఇళ్లకు నోటీసులు జరిచేయటం, అంగన్వాడీ కేంద్రాల తాళ్లను పగలగొట్టటం తగదు అన్నారు. అంగన్వాడీ లతో పెట్టుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల కార్యదర్శి మరిది ప్రసాద్, సీఐటియూ జిల్లా కార్యదర్శి కళ్ళం వెంకటేశ్వరావు, మండల కార్యదర్శి తాతాబాయ్, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలకు ప్రభుత్వం అన్ని విధాల చేయూతనిస్తోందని, దివ్యాంగులలో గల తెలివితేటలను వెలిగి తీయడానికే భవిత పాఠశాలలు ఉన్నాయని ఆపిల్లలను ఆపాఠశాలల ద్వారా ఉన్నతులుగా ఎదగటానికి తల్లిదండ్రులు కృషి చేయాలని మొవ్వ సిడిపిఓ పి భానుమతి సూచించారు. మండల కేంద్రమైన మొవ్వ ఎంపీ ఎలిమెంటరీ రెగ్యులర్ పాఠశాలలో గల భవిత పాఠశాలలో శనివారం నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలకు సూచనలు ఇచ్చారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కొండేటి ఇందిర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు, ఐ.ఇ.ఆర్.టి.వాణిశ్రీ,పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల దివ్యాంగుల తల్లిదండ్రులు హాజరైనారు.

జాతీయస్థాయి ఉత్తమ విద్యాసంస్థగా విద్యావికాస్

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 15న హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన జాతీయస్థాయి ఉత్తమ విద్యాసంస్థల అవార్డుల ప్రదానోత్సవంలో 10వ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యా వికాస్‌కు బ్రెయిన్ ఫీడ్ ఈటి టెక్ ఎక్స్ అవార్డును విద్యావికాస్ సంస్థ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు (కెఎస్ఆర్) ఈ అవార్డును అందుకున్నారు. శనివారం స్థానిక విద్యావికాస్‌లో జాతీయస్థాయిలో ఉత్తమ పాఠశాల అవార్డు సాధించినందుకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ముప్పాల సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావులు మాట్లాడుతూ తమ పాఠశాల 1992 స్థాపించిన 31 సంవత్సరాల నుండి ఎన్నెన్నో విజయాలు సాధిస్తునమన్నారు. 10వ తరగతిలో 586 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంక్ సాధించి జాతీయస్థాయి అవార్డును పొందడం గొప్ప విషయమన్నారు.

ఇంటర్ నేషనల్ మేథమెటిక్స్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల విజయవాడలోహోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన రిజనల్ మేథ్‌మెటిక్స్ ఒలంపియాడ్ పోటి పరీక్ష రెండవ లెవల్ ప్రతిభ కనబరిచి 3వ లెవల్‌కు గుడివాడ డా॥ కె.కె.ఆర్ గౌతమ్ 5గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనా, ఎం.రామిరెడ్డిలు తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో వారు మాట్లాడతూ ఇంటర్ నేషనల్ మేథమెటిక్స్ 3వ లెవల్ అర్హత సాధించిన పి.నవదీఫ్, సిహెచ్ ఉజ్వల్‌రాయ్, బి.విచంద్రశేఖర్‌రెడ్డి, జె.లీలాస్రాఇక్, సిహెచ్ వెంకటసాయిఅనీష్‌లు జనవరి 21న జరిగే పరీక్షలకు పాల్గొనడం జరుగుతుందన్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగే పోటి పరీక్షలకు ఎంపికైవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఉత్తమ విద్యాసంస్థగా వికాస్‌రెయిన్‌బో

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 15న హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన జాతీయస్థాయి ఉత్తమ విద్యాసంస్థల అవార్డుల ప్రదానోత్సవంలో 10వ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన వికాస్‌రెయిన్బ్‌కు బ్రెయిన్ ఫీడ్ ఈటి టెక్ ఎక్స్ అవార్డును వికాస్‌రోయిన్బో సంస్థ పిన్సిపల్ పుట్టి రామచంద్రశేఖర్ అవార్డును అందుకున్నారు. శనివారం స్థానిక వికాస్‌రెయిన్బోలో జాతీయస్థాయిలో ఉత్తమ పాఠశాల అవార్డు సాధించినందుకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పుట్టి రామచంద్రశేఖర్ మాట్లాడుతూ తమ పాఠశాల 1993 స్థాపించిన 30 సంవత్సరాలనుండి పలు విజయాలు సాధిస్తున్నమన్నారు. తమకు ఇంతటి అవాకాశాని కల్పించి విద్యార్థులు, వారి తల్లిదండ్రుకు కృతజ్ఞతలు తెలిపారు.

వీఎస్ఆర్ కళాశాలకు ఎక్సలెన్సీ అవార్డు

విశాలాంధ్ర-కూచిపూడి : కళాశాలఉన్నత విద్యాశాఖ కమిషనర్ అనంతపురంలో నిర్వహించినయాన్యువల్ ఫెస్టివల్..2023 లో కృష్ణా విశ్వవిద్యాలయంలోని మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలకు ఎక్సలెన్సీఅవార్డు లభించిందని శనివారం ఆ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ మాధవి తెలిపారు. ఇంటర్మీ ఆర్గనైజేషన్ ద్వారా 113 మంది విద్యార్థులకు ఇంటెన్షిప్ ప్రొవైడ్ చేసినందుకు ఈ అవార్డును కళాశాల ఉన్నత విద్యా కమిషనర్ డాక్టర్ పోలాభాస్కర్ అందజేశారని ఆమె వివరించారు. ఈమెతోపాటు కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ కేర్ మంజుల పాల్గొన్నారు.

ఆహారంలో నిషిద్ధ పదార్థాలు కలిపితే చర్యలు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ఆహారంలో అజునమోటో (టేస్టింగ్ సాల్ట్) వంటి నిషిద్ధ పదార్థాలు కలిపితే కఠిన చర్యలు ఉంటాయని ఎన్టీఆర్ కృష్ణాజిల్లాల అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గౌస్ మొహుద్దీన్ అన్నారు. శనివారం ఆంధ్ర హాస్పటల్ దగ్గరలోఉన్న కేఎం బిర్యానీ పాయింట్, కేజీఎం బిర్యాని పాయింట్లలో తనిఖీలు నిర్వహించిన అనంతరం వాటిలో పరిమితినిమించిరంగుఉన్నదని గుర్తించి వాటి శాంపిళ్లను పరీక్షల నిమిత్తం పంపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఫుడ్ జంక్షన్ లపై ఫిర్యాదులు వచ్చిన కారణంగా ఈరోజు ఆకస్మిక తనిఖీలు జరిపామని, ఇక ముందు ముందు ఈ తనిఖీలు ముమ్మరం చేస్తామని, ఇది ప్రాథమిక హెచ్చరికగా భావించి నిషిద్ధ పదార్థాలు వాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ గోపాల్, అనిల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా శాస్త్రి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులుగా కే .ఏ .వి. ఎస్. వి .ప్రసాద శాస్త్రి బాధ్యతలు చేపట్టారు. ఈ విద్యా సంవత్సరంలోజులై 22వ తారీకు నుంచిఇన్చార్జి ప్రిన్సిపాల్ గా కొనసాగుతున్న డి. సుధాకర్ నుంచి శాస్త్రిబాధ్యతలు తీసుకున్నారు. ఇంటర్మీడియట్ బోర్డులో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా విధులు నిర్వహిస్తున్న శాస్త్రి ఈ కళాశాల ప్రిన్సిపాల్ గా బదిలీలపై విచ్చేశారు. నూతన ప్రిన్సిపాల్ ని కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

గుండెపోటుతో విశ్రాంత వీఆర్ఓ భాను ప్రసాద్ మృతి

విశాలాంధ్ర-ఘంటసాల: విశ్రాంత వీఆర్ఓ గుండెనొప్పితో మరణించిన సంఘటన మండల పరిధిలోని ఘంటసాల పాలెంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల అందించిన వివరాల మేరకు ధనికొండ భానుప్రసాద్ (70) ఇంటి వద్ద గుండె నొప్పి రావడంతో హుటాహుటిన ఘంటసాల ప్రైవేటు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తెలిపారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలున్నారు. ఆయన మరణానికి చింతిస్తూ ఘంటసాల పాలెం సర్పంచ్ ధోని రజిని మాజీ సర్పంచ్ వేమూరి సాయి వెంకటరమణ, అధికారులు, అనధికారులు సంతాపం తెలియజేశారు.

గన్నవరంలో బాలోత్సవ్

విశాలాంధ్ర-గన్నవరం : విద్యార్థులలో విజనం వికాసం వినోదం తో కూడిన విద్య అవసరం అని ఎమ్మెల్యే వంశీ మోహన్ అన్నారు. శనివారం గన్నవరం బాలికొన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అధ్యక్షతన బాలోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు నిర్బంధాన విద్య,బట్టీ విద్య విధానం విడనాడాలని సూచించారు.ఎందరో మహానుభావులు ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రపతి గాను కలెక్టర్ గాను జాతీయనాయకు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో యం పిపి. అనగాని రవి,విశ్రాంతి అధ్యాపకులు గన్నే వెంకట్రావు,మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరవు, విజయవాడ బాలోత్సం అధ్యక్షులు మాలిఖార్జునరావు, సి ఈ ఓ జ్యోతిబాసు, పిన్నమనేని మురళి కృష్ణ, ఉపాధ్యాయులు జగదీశ్వరవు, గోసాని, కర్ర వరప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిరసన

విశాలాంధ్ర-కూచిపూడి : తమ న్యాయమైన డిమాండ్లపై గత నాలుగు రోజులుగా చేస్తున్న సమ్మెపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించకపోవడంతో అంగన్వాడీ సిబ్బంది ఒక అడుగు ముందుకేసి కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్ళపై నిరసన ప్రదర్శించి వినూతనంగా తమ నిరసన తెలిపారు. మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ ఘంటసాల చల్లపల్లి మండలాల అంగన్వాడీ సిబ్బంది కోర్కెల సాధనకై నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఐదవ రోజైన శనివారం వినూతన పద్ధతిలో తమ నిరసన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ధృతరాష్ట్ర పాలన సాగుతోందని కళ్ళు చెవులు రెండు పనిచేయటం లేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన ప్రభుత్వాన్ని అవసరమైతే సాగనంపటానికైనా సిద్ధమేనని వారు హెచ్చరించారు. సిబ్బంది చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా సిపియంనేతలు వాకా రామచంద్రరావు, శీలం నారాయణరావు, సిఐటియు నేతలు పాల్గొన్నారు.

చల్లపల్లిలో బాబు ష్యూరిటీ...భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ...భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శనివారం జరిగింది. స్థానిక 61 బూత్ పరిధిలో టీడీపీ నేతలు ఇంటింటికీ తిరిగి చంద్రబాబు మినీ మ్యానిఫెస్టోగా గతంలో ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియచేశారు. రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీ, జనసేన కలయికను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, యూనిట్ ఇన్చార్జి పఠాన్ జిలానీ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు షేక్ నబీఘోరి, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, పోతుమర్తి నాగమణి, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, బత్తుల ప్రసాద్, డేవిడ్, బుడే, వార్డు సభ్యురాలు సోమిశెట్టి ఫణికుమారి, జనసేన నేత పసుపులేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో టీడీపీ జెండాను ఎగరవేయాలి : కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడలో టిడిపి జెండాను రెపరెపలాడేలా ప్రతి కర్యకర్త సైనికునిగా పనిచేయాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం స్థానికి మాల్లాయిపాలేం రోడ్డులోని ఆలంకృత ఫంక్షన్‌హాల్‌లో టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి కోనకళ్ళ నారాయణ, మాజీ మంత్రలు పిన్నమనేని వెంకటేశ్వరరావు, కొల్లురవీంద్రలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నవరత్నల పేరిట వైసీపీ ఎమ్మెల్యేలు రాష్ట్రని దోచుకు తిన్నరన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి అధిష్టానం నిర్ణయం ప్రకారం వెనిగండ్ల రాము నేతృత్వంలో టిడిపి విజయం కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కోనకళ్ళ బుల్లయ్య, గోకవరుపు సునీల్, చల్లగుళ్ళ సుబ్రహ్మణేశ్వరరావు, సాయిన పుష్పవతి, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు అధ్యక్షులు వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, బాపయ్యచౌదర్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, పట్టణాధ్యక్షుడు నెరుసు కాశీ, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి : తుఫాను బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి పెదపూడి దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో శనివారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై పామర్రు మండలంలోని పెద్ద మద్దాల, కురుమద్దాల, జుజ్జువరం, కంచర్ల వారి పురం, తదితర గ్రామాల్లో పర్యటించి రైతులకు జరిగిన తుఫాను నష్టం పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెదపూడి మాట్లాడుతూ రంగు మారిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని, వరి కోత కోయని పొలాల రైతులకు రూ 30,000లు పంట నష్టం కింద ఒక ఎకరానికి వచ్చి ప్రతి రైతుకు అందించాలని, మినుము విత్తనాలు పాడైపోయిన పొలాలకు తిరిగి సబ్సిడీతో రైతులకు మినుము విత్తనాలు సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు చింతలపాటి సుబ్బారావు, మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి లంకేశ్వరరావు, అన్నపురెడ్డి స్వామి రెడ్డి, కౌలు రైతు తలారి శ్రీనివాసరావు, పాముల గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-పెడన : సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తక్షణమే ఎంటిఎస్ అమలు చేసి వేతనాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని ఎస్ఎస్ఏ ఉద్యోగులు శనివారం పెడన మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ప్లే కార్డుల చేతబట్టి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు మాట్లాడుతూ ఈనెల 4 వ తేదీన జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు, డిసెంబర్ 11 న విజయవాడలో వేలాదిమంది ఉద్యోగులతో రాష్ట్ర ధర్నాను నిరసన కార్యక్రమం నిర్వహించాము. అయినప్పటికీ సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన పై ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడలో పాల్గొన్న వేలాది మంది ఉద్యోగుల ఆలోచన మేరకు నేటి నుండి పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించి డిసెంబర్ 20వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించారని ఎస్ఎస్ఏ ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం. డి. రఫీవుల్లా(యం ఐ యస్), అబ్దుల్ రహీం (డేటా ఎంట్రీ ఆపరేటర్), సి ఆర్ పి లు యం డి హమీదుల్లా, బివివి నాగేశ్వరరావు, ఎం నాగేశ్వరరావు, చుక్కా.రజిని, ఆర్. రమాదేవి, పామర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

తాళాలు పగలగొట్టడం అన్యాయం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఒక కాకి కి కష్టం వస్తే వందల కాకులు వచ్చి రోదన చేస్తాయి .కాని ఒక శాఖ ఉద్యోగులకు కష్టం వస్తే మిగిలిన శాఖల ఉద్యోగస్తులు సంఘిబావం తెలపక పోయిన బాధలేదు మా అంగన్వాడి కేంద్రాలకు వచ్చి తాళాలు పగలగొట్టడం ఎంతవరకు న్యాయమో అర్థం చేసుకొవాలని ,మాకు వచ్చిన కష్టం రేపు మీకు వస్తే ఏంటి పరిస్థితి అని ఆలోచించాలని అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు .అంగన్వాడి వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా శనివారం ఐదో రోజు ధర్నాలో మోకాళ్ళపై కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేన మీసాలు లెక్క పెట్టకుండా అంగన్వాడి కనీస కోర్కెలు పరిష్కరించాలని సిఐటియు బంటుమిల్లి మండల కార్యదర్శి మాజీ టి శివ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెడన మండలం బంటుమిల్లి మండలం కృత్తివెన్ను మండలం అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయంగా అంగన్‌వాడీ కేంద్రాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : అంగనవాడి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె ఉధృతం చేయడంతో మండలంలోని అన్ని అంగనవాడి కేంద్రాలు మూతపడ్డాయి. ఈ విషయమై ప్రభుత్వం స్పందించి గ్రామీణ ప్రాంతాలలోని చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టికరమైన ఆహారం ప్రతిరోజు అందించడానికి మార్గం లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా సచివాలయ సిబ్బంది అంగన్వాడి కేంద్రాలను నడుపుతున్నారు. ఈ విషయమై భూషణ గూళ్ళ అంగనవాడి కేంద్రం 2లో సచివాలయ మహిళా పోలీస్ జీవీఎస్ స్పందన, వాలంటీర్లు రాజు బోయిన నాగ కన్య, కొర్ని చంద్రిక, వీఆర్‌ఏ గోగం రమణ ల సహాయంతో అంగనవాడి కేంద్రంను నడుపుతున్నారు.

జగన్‌రెడ్డిని గద్దె దింపేస్తాం : మాచవరపు

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈ వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న అరాచకాలను, ధమన కాండను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయం లో శనివారం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ పాత్రికేయుల విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు మేనమామ అంటూ గద్దెమెక్కిన జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో దళితులపై జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడిజరుగుతున్నా నోరుమెదపనోడు దళితుల మేన మావయ్య ఎలా అవుతారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అదేవిదంగా రాష్ట్ర సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ అంబెద్కర్ విదేశీ విద్యకు పేరు మార్చి 16 నెలలు జైల్లో ఉన్నటువంటి జగన్ పేరు పెట్టడం అంబెద్కర్ ని అవమానించినట్లేనని అదేవిధంగా రాష్ట్రంలోని దళితులందరు ఏకమై ఈ జగన్ మోహనరెడ్డి ని గద్దె దించి దళితుల పంతం -వైసీపీ అంతం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.వి రామకృష్ణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సాతులూరి నాంచారయ్య ,జిల్లా ఎస్సీ కార్యనిర్వాహక కార్యదర్శి ఉడుముల నరేష్ ,గరికిముక్కు రాము తదితర ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు .

గ్రామ దేవత హుండీ చోరీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: అగినపర్రు గ్రామంలో గ్రామ దేవత గంగానమ్మ ఆలయంలో హుండీ చోరీ చేశారని స్థానికులు పోలీసు కేసు నమోదు చేశారు. శనివారం సదరు కేసు పై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిషోర్ కుమార్ తెలిపారు.

దేవస్థాన కార్య నిర్వహణ భవనం శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం. బచ్చుపేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక భవన శంకుస్థాపన శనివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మచిలీపట్నం కార్పొరేషన్ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, విశిష్ట అతిధులుగా డిప్యూటీ మేయర్లు శీలం భారతి, మాడపాటి వెంకటేశ్వరమ్మ. కార్పొరేటర్ లు గాజుల శ్రీదేవి, ముంతాజ్ బేగం, కట్ట కేదారేశ్వర రావు మాజీ మున్సిపల్ చైర్మన్ సిలార్ దాదా, వైఎస్ఆర్సిపి నాయకుడు పేర్ని కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

అపరాధ రుసుముతో ప్రవేశం

విశాలాంధ్ర-అవనిగడ్డ : డా॥ బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి డిగ్రి బికాం, బీఎస్సీల్లో ద్వితీయ తృతీయ సంవత్సరాలకు ప్రవేశానికి రూ.500 అపరాధ రుసుంతో అడ్మిషన్లు జరుగుతున్నాయని ఈ నెల 31 వ తేది వరకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ డి ఉమారాణి శనివారం తెలిపారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ : కరువు తుఫాన్‌లతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరువూరు నియోజకవర్గ ప్రథమ మహాసభ గంపలగూడెం మండలం సొబ్బాల గ్రామంలో శనివారం జరిగింది. ఈ మహాసభకు రైతు సంఘం నాయకులు వేగి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో దోనేపూడి శంకర్ మట్లాడుతూ తుఫానుతో 40 వేల ఎకరాల్లో పంటనీట మునిగిందన్నారు. ఆరబెట్టిన ధాన్యం తడిసి రంగు మారిందని, మిరప పంట నీట మునిగి రంగు మారి పనికిరాకుండా పోయిందన్నారు. ఇలాంటి దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న రైతన్నను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఏపీ కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య మాట్లాడుతూ దెబ్బతిన్న వరి పంటకు ఎకరానికి రూ.30 వేలు, మిరప పంటకు రూ.50 వేలు ఉద్యానవన పంటలకు రూ. 75 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ నష్టపోయిన పంటను గుర్తించి అక్రమాలు జరగకుండా ఎన్యూమరేషన్ చేయాలని కోరారు. తడిసిన రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని రంగు మారిన పత్తిని ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం కొను గోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కన్వీనర్ బుద్ది రమేష్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదిన నందిగామలో జరిగే ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం మహాసభ జయప్రదం చేయాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం కో కన్వీనర్ చుండూరు సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుఫానుతో దెబ్బతిన్న పంటను ఆదుకోవడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా మాట్లాడుతూ రైతు సంఘం నిర్మాణాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు. రాబోయే నూతన కమిటీపై ఈ బాధ్యత ఉందని అన్నారు. ముందుగా దాడి ఆదినారాయణ పతావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ విస్సన్నపేట మండల కార్యదర్శి ఎం త్యాగరాజు, తిరువూరు మండల కార్యదర్శి సింహాద్రి వనమాలి, ఏ కొండూరు మండల కార్యదర్శి మేకల్ దేవిడ్, తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, తిరువూరు రైతు సంఘ అధ్యక్షులు ఉన్నం సాంబశివ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర, సొబ్బాల సర్పంచి ఉన్నం కృష్ణారావు, మాజీ సర్పంచి పొంగులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ తీసుకోని వారికి ప్రతినెలా 17న పంపిణీ : జేసీ సంపత్‌కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఏ కారణం చేతనైనా రేషన్ తీసుకోని కార్డు దారుల సౌకర్యార్థం ప్రతి నెలా 17న మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఎండీయు వాహనాన్ని సంబందిత వార్డు, గ్రామ సచివాలయం వద్ద ఉంచి కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయటం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.పీ.సంపత్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డు దారులందరికీ ఉచితంగా బియ్యం, సబ్సిడీ ధరలకే చెక్కర, కందిపప్పు, గోదు పిండి ఇంటి వద్దనే పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. అధికారులు ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబందించిన ఎండీయు ఆపరేటర్లు, వలెంటీర్లు వారికి కేటాయించిన రైస్ కార్డుదారులందరికీ రేషన్ అందేలా తహసీల్దార్‌లు, సహాయ పౌరసరఫరాల అధికారులు, సివిల్ సప్లై డీడీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

19న సీపీఐ జిల్లా వర్క్‌షాప్

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ ఎన్టీఆర్ జిల్లా వర్క్‌షాప్ ఈ నెల 19వ తేది మంగళవారం ఉదయం 10 గంటలకు విజయవాడ దాసరి భవన్‌లో తన అధ్యక్షతన జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగే ఈ వర్క్‌షాప్‌లో ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొంటారని తెలిపారు. ఉపన్యాసకులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, అక్కినేని వనజ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్.కోటేశ్వరరావు, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు సకాలంలో ఈ వర్క్‌షాప్‌కు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

21న రైతు సంఘం జిల్లా మహాసభలు

విశాలాంధ్ర-నందిగామ: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కన్వీనర్ మల్లిడి యలమందరావు, కో కన్వీనర్ చుండూరు వెంకట సుబ్బారావు కోరారు. డిసెంబరు 21న నందిగామలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రథమ మహాసభలను నిర్వహిస్తారని ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ నందిగామ సీపీఐ కార్యాలయం చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక ప్రాణకోటికి తిండిగింజలను పండించే రైతు ప్రయోజనాలను కాపాడడంలో ఎప్పుడూ రైతన్నకు అండగా ఉంచే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలు నందిగామలో 2023 డిసెంబర్ 21వ తేదీన జరుగుతున్నాయి అని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమ నేపథ్యంలో 1936 ఏప్రిల్ 11న స్వామి సహజానంద సరస్వతి అధ్యక్షులుగా ఎన్.జి.రంగా ప్రధాన కార్యదర్శిగా అఖిల భారత కిసాన్‌మహాసభ ఏర్పాటైందనీ అన్నారు. తీవ్ర వర్షాభారం, నీటి ఎద్దడి కారణంగా జిల్లా వ్యాపితంగా 14 మండలాల్లో కరువు విలయ తాండవం చేస్తుందనీ, ప్రభుత్వం కేవలం గంపల గూడెం, తిరువూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపు తున్నదనీ. స్పందించాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు నిమ్మకు నిరెత్తినట్లు మొద్దునిద్ర నటిస్తున్న పరిస్థితి ఏర్పడిందని జిల్లాను కరువ జిల్లాగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంఆధ్వర్యంలో పలు గ్రామాలలో పంటను పరిశీలన చేసి వాస్తవ పరిస్థితులను జిల్లా కలెక్టర్, జిల్లాలోని ఇతర అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడమే గాక, మిచౌంగ్ తుఫాన్ వలన నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని తుపాను సహాయక చర్యలు చేపట్టాలని తడిసిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అనేక పోరాటాలు చేసినది ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభల జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, ఏఐయస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి అరుణ్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి మన్నే హనుమనురావు, పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, రైతుసంఘం నాయకులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో ఎస్టీ కమిషన్ డైరెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఏ కొండూరు మండలం రేపూడి గ్రామ పంచాయతీలో ఎస్టీ కమిషన్ డైరెక్టర్ వి శంకర్‌నాయక్ శనివారం విస్తృత పర్యటన చేపట్టారు. మండలంలో కిడ్నీ బాధితులు కు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రాథమిక వైద్యశాల డా స్వాతి నీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వి శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎక్కువ మంది డ్రైనేజ్ సిమెంట్ రోడ్లు విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. గ్రామంలో శ్మశానవాటిక కూడా లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. తహశీల్దార్ సి వెంటేశ్వర్లును అడుగగ ఆయన మండలంలో 8 గ్రామాలకు స్మశనవాటికలు లేవని అందుకు అవసరం ఐన భూమి కొనుగోలు చేయ్యడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. మండల జెడ్పీటీసీ భూక్యా గనీయ మాట్లడుతూ ఈ మండలం ఎక్కువ గిరిజనులు ఉన్న ప్రాంతమని ఈ ప్రాంత గిరిజనులు ఎక్కువశాతం వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని అవి కూడా పొడు భూములు అని మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొంత మేర అటవీ పట్టాలు ఇవ్వడం జరిగిందని కానీ కొంత మంది లబ్ధిదారలకు అటవీ శాఖ అధికారుల వివిధ కొర్రీలు పెట్టి అటవీ పట్టాలను ఇవ్వడం లేదని గనియా ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు బి గోపిరాజు, సర్పంచ్ భూక్యా చంటి ఎంపీటీసీ కేస్యా జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎం రుక్మా నందయ్య ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీ పంచాయతీరాజ్ శాఖ ఎ ఈ సాంబశివరావు ఎస్ ఐ ఆర్ అంకారావు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఆటోనగర్ అభివృద్ధిలో కోటిలింగం పాత్ర ఎనలేనిది

విశాలాంధ్ర-విజయవాడ : నగరంలో ప్రతిష్టాత్మకమైన ఆటోనగర్ అభివృద్ధి కోసం శీలం కోటిలింగం ఎనలేని కృషి చేశారని ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ (ఏటీఏ) అధ్యక్షుడు రాజనాల వెంకట రమణారావు అన్నారు. కోటిలింగం 33వ వర్ధంతి కార్యక్రమంలో శనివారం ఆటోనగర్‌లోని ఫైవ్‌స్టార్ కాంప్లెక్స్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు కార్పొరేటర్‌గా పనిచేసిన కోటిలింగం ఆటోనగర్ కార్మికుల కోసం, తాను ప్రాతినిధ్య వహించిన డివిజన్ల ప్రజల సమస్యలు పరిష్కారంలో ఎంతో కృషి చేశారన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఆటోనగర్ కార్మికుల మౌలిక సదుపాయాల సాధన కమిటీ కన్వీనర్ లంక దుర్గారావు మాట్లాడుతూ ఆటోనగర్ ఏర్పాటు చేయటం నుంచి కార్మికుల సమస్యలను పరిష్కరించటంతో కోటిలింగం అవిశ్రాంతంగా చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ముందుగా కోటిలింగం చిత్రపటానికి వెంకటరమణారావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోటిలింగం కుమారులు శీలం శివాజీ భుజేంద్రనాథ్‌లహరి, వివిధ సంఘాల నాయకులు బంకపల్లి త్రిమూర్తులు, రావి రామచంద్రరావు, దోనేపూడి సూరిబాబు, పల్లికార్ట్ రవి కుమార్ , కె. హనుమంతు, ఆకురాతి శ్రీను, లంకె లక్ష్మీనారాయణ, చిప్పల కృష్ణ, లంక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీ రాణాకు రెండోసారి డిస్క్ అవార్డు

- ఇద్దరు డీసీపీలు, నలుగురు ఏసీపీలు - ఇద్దరు సీఐలకు అవార్డులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా రెండోసారి డిస్క్ అవార్డ్‌ను రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీద అందుకున్నారు. అయనతో పాటు ఇద్దరు డీసీపీలు, నలుగురు ఏసీపీలు, ఇద్దరు సీఐలు అవార్డులు అందుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం, నగరంలో వివిధ వి.వి.ఐ.పి./వి.ఐ.పి. కార్యక్రమాలు, దసరా, దీపావళి బందోబస్తులు, నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు, మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు, సైబర్ నేరాలు, గంజాయి అక్రమ రవాణా అరికట్టడం, చేదు నడత కలిగిన వారిపై నగర బహిష్కరణలు, అలవాటు పడిన నేరస్తులపై పి.డి.యాక్ట్ లు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ధర్నాలు, రాస్తారోకోలు తదితర అంశాలల్లో సీపీ కాంతి రాణా కీలక పాత్ర వహించారు. దీంతో ఆయనకు రెండోసారి కూడా డిస్క్ అవార్డు పొందారు. డీసీపీలు విశాల్‌గున్ని, మోకా సత్తిబాబు, ఏసీపీలు డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ రవికిరణ్, సిహెచ్.రవికాంత్, భాస్కరరావు, సీఐలు సురేష్‌రెడ్డి, కాశీవిశ్వనాథ్‌లకు రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి డిస్క్ అవార్డులు అందజేశారు.

విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రంలో విద్యార్థులు సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పుటూరి అరుణ్ కుమార్ విమర్శించారు. శనివారం నందిగామలోని వివిధ పాఠశాలలు,కళాశాలలు లో విద్యార్థులను కలసి సమస్యలు తెలుసుకుని నూతన కమిటీలు ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు అని గోడలకు రంగులు వేస్తూ ఉపాధ్యాయలు లేకుండా పాఠాలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. మధ్యాహ్నం భోజనం ఒక్కో విద్యార్థికి రూ.5 సరిపోక నాణ్యమైన ఆహారం అందించలేకపోతున్నారని తెలిపారు. చాలా పాఠశాలల్లో టాయిలెట్లు సరిగా లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామకృష్ణ, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణా మద్యం పట్టివేత

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో తెలంగాణ మద్యాన్ని మైలవరం పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఆగిరిపల్లికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్రవాహం పై తెలంగాణా మద్యాన్ని అక్రమ రవాణా చేస్తున్నారు. వెల్వడం గ్రామ సమీపంలో పోలీసులు తనిఖీలు చేయగా, ద్విచక్రవాహంలో సుమారు 150 మద్యం బాటిల్స్ బయటపడ్డాయి. వారి అదుపులోకి తీసుకుని మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

రాజకీయకక్షతోనే దాడులు

-టీడీపీ నేత కార్ల అద్దాలు ధ్వంసం

- పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ రూరల్ మండ లం ప్రసాదంపాడు పంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రావు కార్ల అద్దాలను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ నేతలు, జనసేన నాయకులు ప్రసాదంపాడులో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నరసింహారావు ఉదయం వాకింగ్ వెళ్లి వచ్చి చూసేసరికి కారుఅద్దాలు ధ్వంసం చేశారన్నారు. వల్లభనేని వంశీ అనచరులు ఈ దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. వంశీ టీడీపీలో నుంచి వైసీపీలో వెళ్లి తమను కూడా వైసీపీ చేరాలని ఒత్తిడి తెస్తుండంతో తాను నిరాకరించామన్నారు. కక్షతోనే ఆయన అనచరులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఈ దాడులకు చేస్తున్నారన్నారు. వెంటనే ముద్దాయిలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా వచ్చి విజయవాడ సీపీ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేశారు.

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE : VUYYURU

IA.No. 652 of 2015 IN O.S.No. 40 of 2015

Between :
Kagithala Appanna ...Petitioner / Plaintiff
And
Mahankali Veera Raghavaiah @ Mahankali Veera Raghava Rao and others ... Respondent / Defendants

To,
1. Mahankali Ramamohana Rao, S/o. Mahankali Veera Raghavaiah @ Mahankali Veera Raghava Rao. Hindu, Aged about 65 years, R/o. D.No. 45-19-9, Gunadala, Vijayawada, Krishna District, J.C.J.C Vijayawada (R-3)
2. Mahankali Bhaskara Prasad, S/o. Mahankali Veera Raghavaiah @ Mahankali Veera Raghava Rao, Hindu, Aged about 61 years, R/o. D.No. 2/8-32, Ramavarapupadu, Vijayawada, Krishna District, J.C.J.C Vijayawada (R-4)
3. Mahankali Saibabu, S/o. Mahankali Veera Raghavaiah @ Mahankali Veera Raghava Rao, Hindu, Aged about 56 years, R/o. D.No. 40-1-101/3, N.C.B. Colony, Vijayawada, Krishna District, J.C.J.C Vijayawada (R-5)

Please take notice that the petitioner / plaintiff herein filed petition under order 21 Rule 4(5) of C.P.C. in the above **I.A.No. 652/ 2015** against you and whereas the Hon'ble court order notice to you for your appearance in the above petition and posted the above **petition on 29-12-2023** therefore make it convenient and appear in the above petition in person or through your advocate **on 29-12-2023 at 10.30 A.M. sharp failing which court instite exparty.**

Hearing 29-12-2023

Date : 12-12-2023
Pandraju Rambabu, Advocate, Vuyyuru. **Ph : 9393524999**

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న అంగన్వాడీల దీక్షా శిబిరం వద్దకు వెళ్లి సీపీఐ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు పరిధిలో గల సుమారు 267 అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ ఐదు రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా జీతాల పెంపు, వర్క్ లోడ్, పలు యాప్‌లతో ఇబ్బందులు, పెండింగ్ అద్దెల బిల్లులు పలుడిమాండ్ల సాధన కోసం అంగన్వాడీల యూనియన్ పిలుపు మేరకు అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు అంగన్ వాడీ కేంద్రాలకు తాళాలు వేసి సమ్మెను కొనసాగిస్తూనే ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపినప్పటికి ప్రధాన డిమాండ్లు పరిష్కారం కాకపోవడంతో సమ్మెను కొనసాగిస్తున్నారన్నారు. దీనితో ఆగ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ, మండలం పరిషత్, సచివాలయాలు, అంగన్వాడీ అధికారుల పర్యవేక్షణలో పంచనామా చేసి అంగన్వాడీ కేంద్రాలకు వేసిన తాళాలను పగులగొట్టి తెరవడం జరిగిందని ఇప్పటికే చిల్లకల్లు ప్రాజెక్టు పరిధిలో చాలా అంగన్వాడీ కేంద్రాలను బలవంతంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు లేకుండా కేంద్రాలను అధికారబలంతో తెరిపిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి వీడి అంగన్వాడీ కోర్కెలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అప్పుల బాధతాళలేక వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర- కంచికచర్ల: ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుమందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కంచికచర్లలో చోటుచేసుకుంది. ఎస్సై సుబ్రహ్మణ్యం అందించిన వివరాలు ప్రకారం కంచికచర్ల హనుమాన్ పేటకు చెందిన పబ్బతి సత్యనారాయణ(55) అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు తాళలేక శుక్రవారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పేరకలపాడు సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద పడిపోయి కొట్టుమిట్టాడుతున్న ఆయన్ను గమనించిన కొందరు హైవే అంబులెన్స్ కు ఫోన్ చేశారు. వెంటనే అతనిని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సత్యనారాయణ రాత్రి రెండున్నర గంటల ప్రాంతంలో మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభ్యర్థనలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం: ఆర్డీవో

విశాలాంధ్ర-వీరులపాడు: కొత్త ఓటర్ల నమోదు , మల్టిపుల్ ఓటర్లను గుర్తించి వాటిని తీసివేయటానికి రెవిన్యూ యంత్రాంగాన్ని సజావుగా నడిపించేందుకు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని నందిగామ ఆర్డీవో పి.సాయిబాబు అన్నారు. వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో కొంత మంది ఓటర్లకు మండల తహశీల్దార్ బి.ఆశయ్య నోటీసులు జారీచేశారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న ఓటర్లు ఆధారాలతో మండల కేంద్రం జుజ్జూరు గ్రామంలోని తహశీల్దార్ కార్యాలయానికి రావడంతో , ఆర్డీఓ విచారణకు హాజరయ్యారు. బాధితుల నుండి వచ్చిన అభ్యర్థనలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు.

అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతుంది

విశాలాంధ్ర-నందిగామ: అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా నందిగామ ఆర్డిఓ కార్యాలయ ముందు చేపట్టిన ఆందోళనకు శుక్రవారం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కార్యదర్శి చుండూరు సుబ్బారావు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్స్ ఇచ్చే జీతం కన్నా అధికంగా ఇస్తామని చెప్పిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదని జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి హామీ అంగన్వాడీ వర్కర్స్ కి 26 వేల రూపాయల జీతాన్ని పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల గ్రాడ్యుటీ ఇవ్వాలని, సంపూర్ణ పోషణ మెనూ రేట్లు పెంచాలని, అంగన్వాడి కార్యకర్తలు ధర్నా చేస్తా ఉంటే రాష్ట్ర సమస్యలను విస్మరించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆడుకుందాం రా అనే కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటని అన్నారు. 2017 సంవత్సరం నుంచి ఇవ్వవలసిన టీఏ బిల్లులు ఇతర తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు, అంగన్వాడి టీచర్లను ఆయాల డిమాండ్లను నెరవేర్చకపోతే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ సంఘీ భావానికి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు జిల్లేపల్లి తుఫాన్ బాబు మల్లంపేట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

ఆందోనలు తీవ్రరూపం దాలుస్తాయి: వట్టికొండ

విశాలాంధ్ర-వీరులపాడు: శాంతియుతంగా సమ్మెచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల,సహాయకుల సమస్య పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమస్యను పరిష్కరించక పోగా అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టటం హేయమైన చర్య అని సీపీఐ సీనియర్ నాయకులు వట్టికొండ చంద్రమోహన్ విమర్శించారు. అంగన్వాడీల చిన్న చిన్న కోరికలు తీర్చాల్సిన ప్రభుత్వం తలబిరుసుతో వ్యవహరిస్తోందని ఆయన అన్నారు.అంగన్వాడీల న్యాయమైన కోరికలు తీర్చని పక్షం లో భవిష్యత్తులో ఆందోనలనలు తీవ్రరూపం దాలుస్తాయని, ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాలని వట్టికొండ హెచ్చరించారు. ఈ ప్రభుత్వ అనైతిక చర్యలను మండల సీపీఐ,సీపీఎం పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ప్రభుత్వ దుందుకు చర్యలు: ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు అంగన్వాడీ సెంటర్స్ కు వేసిన తాళాలను కొన్నిచోట్ల పగలకొట్టారు. మండలం లో జుజ్జూరు క్లస్టర్(27) ,వెల్లంకి క్లస్టర్(24) లలో చాలా అంగన్వాడి కేంద్రాలకు తాళాలు పగలకొట్టారు.వీరులపాడుమండలం నరసింహారావుపాలెం గ్రామంలో రెండు అంగన్వాడీ సెంటర్స్ కి వేసిన తాళాలను గ్రామ సెక్రటరీ ఆధ్వర్యం లో ఎంపీటీసీ రమణారెడ్డి తాళాలు పగలుకొట్టారు.తాళాలు పగలకొట్టటం అదేమని అడగగా ఇది గవర్నమెంట్ ఆదేశాలతో జరుగుతుందని తెలిపారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT VIJAYAWADA

ACP No. 18/ 2023

Between:
Margadarsi Chit Fund Pvt.Ltd., Rep by its Manager, Governorpet Vijayawada. - DISPUTANT
AND
T.BAPI REDDY & Others - OPPONENTS

To,
Opp No.1: Tadi Bapi Reddy, S/o.T.Satyanarayana Reddy, Finance Business, Flat No.502, Door No.77-149-20. Surya Residency, Sundarayya Nagar, Payakapuram, Vijayawada.
Opp No.3: Mulugu Vamsi Krishna, S/o. M.V.L.Prasad, D.No. 23-4-10, 1st Floor, Kakaparthivari Street, S.N.Puram, Vijayawada.

Please take notice that the suit filed by the Disputant for Recovery of **Rs.1,85,626/-** with subsequent interest, costs etc., posted to **22-12-2023** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Resgistar of Chits/ Arbitraror, D.No. 56-6-7a, Maruthi Colony, Opp. Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijayawada-10, on **22-12-2023** either in person or through an advocate the matter will be decided exparte.

(By order of the Hon'ble deputy registrar of Chits/Arbitrator)

FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt.Ltd
Governorpet, Vijayawada

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT VIJAYAWADA

ACP No. 19/2023

Between:
Margadarsi Chit Fund Pvt.Ltd., Rep by its Manager, Governorpet Vijayawada. - DISPUTANT
AND
T.BAPI REDDY & Others - OPPONENTS

To,
Opp No.1: Tadi Bapi Reddy, S/o.T.Satyanarayana Reddy, Finance Business, Flat No.502, Door No.77-149-20. Surya Residency, Sundarayya Nagar, Payakapuram, Vijayawada.
Opp No.6: Changantipati Sri Rama Murthy, S/o.Ch.Ravindranadha Tagore, Prop.M/s.Anitha Tent House, D No.1-125, Ramalayam Veedhi, Ramavarappadu, Vijayawada.

Please take notice that the suit filed by the Disputant for Recovery of **Rs.2,77,651/-** with subsequent interest, costs etc., posted to **22-12-2023** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Resgistar of Chits/ Arbitraror, D.No. 56-6-7a, Maruthi Colony, Opp. Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijayawada-10, on **22-12-2023** either in person or through an advocate the matter will be decided exparte.

(By order of the Hon'ble deputy registrar of Chits/Arbitrator)

FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt.Ltd
Governorpet, Vijayawada

ప్రకటన

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా
ఆర్బిట్రేషన్/ చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం.268/2022

బిట్‌వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రై లిమిటెడ్, గవర్నర్‌పేట, బ్రాంచి రిప్రజెంటెడ్ బై లీగల్ మేనేజర్/ జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్స్
మరియు
S.Suresh & 3 అదర్స్ - అపోనెంట్స్
To : Opp-NO 2:
N.Manoj, S/o.NSRB Sarma Hindu aged about 48 years, Occupation:Employee Desig nation: Post Master In Krishna Lanka Post Office, R/o: D.No 11-74/1, Ballemvari Street, Ramavarapadu, Vijayawada, Krishna Dist.

మీ పై పైన ఉదహరించిన క్లెయిమ్ పిటీషన్‌ను పైనుదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ బాకీ వసూలు నిమిత్తము రూ.4,03,000/- దాఖలు చేసియున్నారు. శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (ఆర్బిట్రేటర్) ఎదుట మీ వాదనలు తెలుపుకొనుటకుగాను ది. 22-12-2023వ తేదీ హాజరు అవుట కొరకు నోటీసుకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ చేయమని ఆదేశించియున్నారు. కావున ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా ది. 22-12-2023 తేదీన మీరు స్వయంగాగానీ, మీ తరుపున న్యాయవాది ద్వారాగానీ శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్, జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయము, డోర్ నెం.56-6-7ఏ, ప్రియా చిల్డ్రన్ హాస్పటల్ ఎదురుగా, పంట కాలువ రోడ్డు, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ నందు ది. 22-12-2023 ఉదయం 10.30 ని॥లకు హాజరు అయి తమ అక్షేపణలు తెలియ చేసుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమందు ఈ క్లెయిమ్‌ను విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది : 22-12-2023, ఉదయం గం॥10.30ని॥లు

(శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం)

యమ్/యస్.శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రై లిమిటెడ్
లీగల్ మేనేజర్

దస్తావేజులు పోయినవి

విజయవాడ అశోక్‌నగర్ డోర్ నెం. 59-1-5, వాస్తవ్యులు అగ్రహారం శీతారామయ్య గారి కుమారుడు రామమోహన్ యావన్మందికి తెలియజేయునది ఏమనగా.
అమెరికా నెం. 4320 అరోరా, IL 60504, వాస్తవ్యురాలైన గొట్టిముక్కుల సతీష్ కుమార్ గారి భార్య గొట్టిముక్కుల అపర్ణ గారికి చెందిన ప్రసాదంపాడు డోర్ నెం. 5-132/1, 330 చ॥గ॥లు ఆస్తిని మేనేజ్‌చేయు చున్నాను. సదరు ఆస్తికి సంబంధించిన దస్తావేజులు జిరాక్స్ తీయుట నిమిత్తము ది. 10-12-2023 సాయంత్రం కృష్ణలంక స్క్రూ బ్రిడ్జ్ పరిసర ప్రాంతాలలో సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు డాక్యుమెంట్ నెం.5508/2017, 326/2012 డాక్యుమెంట్స్ పోయినవి. ఎక్కడ వెదికిన దొరకలేదని, కావున సదరు డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసు వారికి తెలియచేయగలరు. అందచేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఎ. రామమోహన్,
59-1-5, ఐటిఐ బస్‌స్టాప్ దగ్గర, అశోక్‌నగర్, విజయవాడ-520010
ఫోన్ : 9393451625
విజయవాడ 16-12-2023.

Canara Bank (Syndicate) — ఎస్ఆర్ నగర్ హైదరాబాద్ బ్రాంచ్ (2705) డి.నం.7-1-621/276 (259/3ఆర్‌టి) గ్రౌండ్ ఫ్లోర్, ఎస్ఎస్‌కె భారతి కృష్ణ బిల్డింగ్, మెయిన్ రోడ్, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్-500038

వాహనం యొక్క వేలం విక్రయ నోటీసు

కెనరా బ్యాంక్ ద్వారా వేలం వేయబడే దిగువ పేర్కొన్న వాహనాన్ని కొనుగోలు చేయడానికి ప్రజల నుండి ప్రతిపాదనలు ఆహ్వానించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు కుదువ పెట్టబడిన/ఆధీనం చేయబడిన క్రింద వివరించిన వాహనం "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు", "ఏదైతే ఉందో అది", "అచ్చట ఉన్నది ఏదైనా" ప్రాతిపదికపై పైన పేర్కొన్న చిరునామాలో 03.01.2024 మధ్యాహ్నం 3.00 గంటలకు బహిరంగ వేలంలో విక్రయించబడుతుందని దీని ద్వారా సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వడమైనది.

రుణగ్రహీత పేరు/బ్రాంచ్‌ను సంప్రదించు నంబర్లు	వాహనం వివరాలు	రిజిస్ట్రేషన్ సం. & రిజిస్ట్రేషన్ తేదీ	ఇంజన్ సం. & ఛాసిస్ సం.	రిజర్వు ధర (రూ.లలో)
ఎం/ఎస్ కాటూరి ఎంటర్‌ప్రైజెస్, యజమాని: కాటూరి వెంకట మురళీకృష్ణ బ్రాంచ్ అధికారి: అవినాష్ ఎస్, ఎస్ఆర్ నగర్ బ్రాంచ్ (7382932265), రికవరీ ఏజెంట్- 93929 59557	ఫోర్స్ ట్రావెల్లర్ టి1 BSVIFM2.6CR3350 (12+D) HR BSVI	TS09UD3658 (Taxi Plate) 10/01/2022	D71000239 MC1E4CCA4LP 059446	రూ. 20,00,000/-

1) కెనరా బ్యాంక్ పేరిట రిజర్వ్ ధర (విజయవంతం కాని బిడ్డర్లకు తిరిగి చెల్లించదగినది) లో 10 శాతం ఇఎండి మొత్తానికి తీసిన డిడి మరియు ఆఫర్ లెటర్‌తో పాటు సీలు వేసిన కొటేషన్లు ఆహ్వానించడమైనది. 2) వేలం తేదీ మరియు సమయం: 03.01.2024 మధ్యాహ్నం 3.00 గంటలకు పైన పేర్కొన్న బ్యాంకు కార్యాలయంలో. 3) కొటేషన్ల సమర్పణకు చివరి తేదీ 02.01.2024 సాయంత్రం 5.00 గంటల వరకు 4) విజయవంతమైన బిడ్డర్ ఆఫర్ మొత్తాన్ని నగదు/డిడి ద్వారా అదే రోజున అంటే 03.01.2024న చెల్లించాలి, లేకుంటే ఇఎండి మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి చెల్లించబడదు. 5) ఆసక్తిగల బిడ్డర్లు సీలు చేసిన కొటేషన్లను సమర్పించే ముందు వాహనం గురించి తమకు తాము తనిఖీ చేసుకుని సంతృప్తి చెందవలెను. 6) ఉద్దేశించిన బిడ్డర్ బిడ్ దరఖాస్తుతో పాటుగా కేవైసీ పత్రాలను సమర్పించాలి. 7) ముందుగా ఎటువంటి కారణాన్ని తెలియజేయకుండా వేలాన్ని వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా నిబంధనలు మరియు షరతులను మార్చడానికి అధీకృత అధికారి హక్కును కలిగి ఉంటారు.
గమనిక: ఆసక్తిగల బిడ్డర్ వాహనంపై చెల్లించాల్సిన గ్యారేజ్ ఛార్జీలు, పన్నులు, మరమ్మతు ఛార్జీలు మొదలైన వాటిని భరించాలి. విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, ఇఎండి మొత్తం జప్తు చేయబడుతుంది

తేదీ: 16.12.2023, ప్రదేశము: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ప్రైమ్ 2.0 తక్షణమే ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర ప్రభుత్వం స్టాంపులు,రిజిస్ట్రేషన్ శాఖ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రిజిస్ట్రేషన్ శాఖ కార్యకలాపాలకై తీసుకువచ్చిన ప్రైమ్ 2.0ను తక్షణం వెనక్కి తీసుకొని పాత పద్ధతిలో రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని రాష్ట్ర దస్తావేజు లేఖరుల వృత్తి పరిరక్షణ సమితి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి హరికృష్ణ,గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శనివారం విజయవాడ ధర్నాచౌక్ వద్ద రాష్ట్ర స్థాయిలో ఉన్న దస్తావేజు లేఖరులు ప్రైమ్ 2.0కు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానంతో అనేకమంది దస్తావేజుల లేఖరులు డిటిపి ఆపరేటర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలతో ఆస్తులు కొనుగోలు చేసి లక్షల రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఆస్తి తాలూకు పత్రాలు ఇవ్వకుండా జిరాక్స్ కాపీలు ఇస్తామని చెప్పడం సరైన విధానం కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దస్తావేజు లేఖరుల లైసెన్సులు రెన్యువల్ చేయాలన్నారు. కొత్తవారికి పరీక్షల నిర్వహించి లైసెన్సులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రైమ్ 2.0 లో అనేక లోపాలు ఉన్నాయని వాటిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేశాకే దాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటగా రిజిస్ట్రేషన్ శాఖలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టేటప్పుడు అనేక రకాలుగా ప్రచారం చేసింది 20 నిమిషాల్లో డాక్యుమెంట్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి ప్రజలకు డాక్యుమెంట్ అందిస్తానని చెప్పడం జరిగింది అలాగే ప్రజల ఆస్తులకు సంబంధించి కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవు అంతే కాకుండా ఎవరైనా స్వచ్ఛందంగా వారి వారి డాక్యుమెంట్లను తయారు చేసుకొని ఆన్‌లైన్ లో పెట్టి దాన్ని రిజిస్ట్రేషన్ పొందవచ్చు అన్నారు.అవినీతి కరమైనటువంటి రిజిస్ట్రేషన్ శాఖ విపరీతంగా అవినీతి జరుగుతోంది అందుకోసమే ఈ విధానాన్ని తీసుకొచ్చామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందన్నారు. అందులో జగనన్న సర్వే గ్రామాల్లో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలని ముందుగా ప్రభుత్వం చెప్పింది కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ఈ విధానంలో అనేక రకాలైనటువంటి లోపాలు ఉన్నాయని మేము స్పష్టంగా చెపుతున్నామన్నారు. ఇందులో ప్రజలకు సంబంధించినటువంటిది 20 నిమిషాల్లో డాక్యుమెంటు తయారుచేసి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని చెప్పావు కానీ ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 294 ఆఫీసులలో ఏ ఆఫీసులోనైనా గాని 20 నిమిషాల్లో డాక్యుమెంట్ రిటర్న్ చేసినటువంటి దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.ప్రజల ఆస్తులకు భద్రత ఉండదు అని మేము స్పష్టంగా చెపుతున్నామన్నారు.జగన్ నీకంటే ముందు సైబర్ క్రైమ్ ఎక్కువైపోయింది అందుకోసం అనేసి ఇందులో సరైనటువంటి విధానం లేదు లోటుపాట్లు ఉన్నాయి ఎవరి ఆస్తి అయినా గాని ఎవరైనా దోచుకునే దానికి దాచుకునే దానికి అవకాశం ఉంది అని తాము చేపుతున్నామన్నారు.డాక్యుమెంట్ రైటర్లు రాసినటువంటి దస్తావేజును గతంలో ఏ విధంగా ఉన్నాయి ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితి ఏ విధంగా ఉంది అని ప్రశ్నించారు.ఇప్పటికైనా నూతన విధానాన్ని ఉపసంహరించుకుని పాత విధానంలోనే రిజిస్ట్రేషన్‌లు దస్తావేజు లేఖరులుతోనే జరిగే విధంగా చూడాలని అలా కుండా మొండిగా వ్యవహరిస్తే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చేపుతామని హెచ్చరించారు.ఈ ధర్నాలో కోశాధికారి చింతకాయల నాగ సత్యనారాయణ మూర్తి,జాయింట్ సెక్రటరీ పైలా సతీష్,కృష్ణా జిల్లా అధ్యక్షులు యన్‌జియస్‌వి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఫైర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : కరోనాలో శవాల మీద పేలాలు ఏరుకునే వాళ్ళకి నేను ఏమీ సేవ చేసానో ఎలా తెలుస్తుందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ పేర్ని నానికి కొత్తగా బందరు ప్రజల మీద ప్రేమ పుట్టినట్లు కరోనాలో తండ్రి కొడుకులు తేగ సేవ చేశామని చెబుతున్నాడు. గోతికాడ నక్కలా ఉండి దొంగగా వ్యాక్సిన్లు అమ్ముకున్న చరిత్ర దాస్తే దాగేది కాదని ఆయన అన్నారు. మాపై అక్రమ కేసులు పెట్టి కరోనా సమయములో మా నాయకుల్ని ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన పదవులు లేకపోయినా అధికారం లేకపోయినా, బందరు ప్రజల కోసం చిత్తశుద్ధితో ప్రాణాలను సైతం అడ్డుపెట్టి బందరు ప్రజలకు అండగా నిలబడ్డామని ఆయన గుర్తు చేశారు. సేవ చేసేదాంట్లో థెరిసా వారసులు తుఫాన్ అప్పుడు ఏ కలుగులో దాక్కున్నారు? సమాధానం చెప్పమంటే నాకొడుకు ప్రజా సేవ చేసి తరిస్తున్నాడు అంటున్నావు, బందరు ప్రజలు నిన్ను ఎమ్మెల్యే గా గెలిపించారా, నీ కొడుకును గెలుపించారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాసేవకు పేటెంట్ మాదే అనే మీరు తుఫాను వచ్చి 15 రోజులు అవుతున్న ఇప్పటివరకు మీ ప్రజాసేవ ముసుగులో చేసిన సహాయం ఏంటో ప్రజలకు చెప్పే దమ్ముందా అని ఆయన నిలదీశారు. గుర్తు చేసావ్ కాబట్టి మీ కరోనా సేవ పై కూడా రేపు దర్యాప్తు చేద్దాం, కంగారు లేదు, ప్రజాసేవ ముసుగులో మీరు చేసిన అవినీతి బాగోతం పిపీఏ కిట్లు వ్యాక్సిన్లు దొంగ సెంటర్లు మొత్తం బందరు ప్రజల ముందు పెట్టి నీ విషయం తెలుస్తామని ఆయన హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య) మచిలీపట్నం మండల పార్టీ అధ్యక్షులు కుంచే దుర్గాప్రసాద్(నాని),పార్లమెంట్ ప్రచార కార్యదర్శి పివి ఫణి కుమార్, తెలుగు మహిళా అధ్యక్షురాలు నీరజ, జిల్లా తెలుగు మహిళా అధికార ప్రతినిధి పాలపర్తి పద్మజ,నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ విజయలక్ష్మి, నియోజకవర్గ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు మద్దాల లక్ష్మీ నాంచారమ్మ, మాపూల్లమ్మ, తెలుగు మహిళ కార్యదర్శి ముంతాజ్ ,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండు శాతం ధరలు పెంచనున్న స్కోడా ఆటో ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : స్కోడా ఆటో ఇండియా జనవరి 1వతేదీ నుండి దాని పరిధిలో దాదాపు 2 శాతం ధరల పెంపును ప్రకటించింది. పెంపు మొత్తం స్కోడా ఆటో ఇండియా వాహనాలపై చూపుతుంది ప్రభావం కుషాక్ -ఎసువి స్లావియా సెడాన్, కోడియాక్ లగ్జరీ 44. సరఫరా, ఇన్పుట్, నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల ధరల సవరణ జరిగింది. కుషాక్, స్లావియా రెండూ గ్లోబల్ ఎన్సిఏపి కొత్త, కఠినమైన క్రాష్ టెస్ట్ ప్రోటోకాల్ల క్రింద పెద్దలు, పిల్లల నివాసితుల కోసం పూర్తి 5-స్టార్లను సంపాదించాయి. యురో ఎన్సిఏపి కింద కోడియాక్ పెద్దలు, పిల్లలకు 5-స్టార్లను కలిగి ఉండటంతో, స్కోడా ఆటో ఇండియా 100 శాతం ఫ్లీట్ 5-స్టార్ రేటింగ్, క్రాష్-టెస్టెడ్ కార్లను కలిగి ఉంది. కంపెనీ తన నెట్వర్క్ను 2021లో 120 కస్టమర్ టచ్పాయింట్ల నుండి 2023 చివరి నాటికి 250కి విస్తరించింది. దాని కస్టమర్-సెంట్రిక్ విధానానికి అనుగుణంగా, స్కోడా కస్టమర్లకు మరింత దగ్గరవుతూనే ఉంటుంది, దాని శ్రేణికి చెందిన ప్రముఖ ఉత్పత్తులను అందిస్తోంది.

మాధుర్యాన్ని పంచిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సేవా సమితి,, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కౌత పూర్ణానందం కళావేదికపై ప్రముఖ గాయకుడు చిప్పాడ నాగేశ్వరరావు సహాయార్థం జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలకు మాధుర్యాన్ని పంచుతూ పరవశింప చేసింది. చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షించగా గాయనీ గాయకులు రేణుక, చిప్పాడ నాగేశ్వరరావు, తణుకు రాజు, శ్రీనివాసరావు తదితరులు ఘనాఘన సుందరా, భలే మంచి రోజు, నన్ను ఎవరో తాకిరి, ఈ మూగ చూపేలా, బాబూ వినరా వంటి ఇత్యాది ఆణిముత్యాల పాటలను రసరమ్యంగా పాడి వినిపించారు. అతిథులుగా తట్టపర్తి సూర్యనారాయణ, శింగంశెట్టి చంద్రశేఖర్, పరుచూరి విజయలక్ష్మి తదితరులు మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని కాపాడేది, చాటేది కళాకారులేనని వారిని గౌరవించుకుని, ఆదరించటం మన సంస్కృతిని మనం గౌరవించుకుని ఆదరించినట్లేనని అంటూ కళాకారులను అభినందిస్తూ ప్రసంగించారు.

సేవలు శాశ్వత కీర్తికి సోపానాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : వ్యక్తి ప్రయోజనానికి కాకుండా జన ప్రయోజనాన్ని కాంక్షించి చేసే త్యాగాలు, అందించే సేవలు శాశ్వత కీర్తికి సోపానాలని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్త అన్నారు. వాసవి క్లబ్ ప్రాంతీయ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మహాత్మా గాంధీ భారత ప్రజలకు స్వాతంత్ర్య సౌరభాలు గుబాళింప చేయాలని సత్సంకల్పంతో ముందుకు నడిపిస్తే, తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం రావాలని పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేసి సాధించారన్నారు. ఆ మహనీయుల బాటలో ప్రతి ఒక్కరూ సమాజం కోసం పాటుపడితే శాశ్వత కీర్తి లభిస్తుందని అన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పొట్టి శ్రీరాములు వంటి త్యాగమూర్తుల అనేక విషయాలను తెలియచేసి దేశ సేవలో పునీతం కావాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ రామచంద్రరావు, కొత్త గణేష్, సురేష్, సునీత, సుధీర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని పొట్టి శ్రీరాములుకు అంజలి ఘటించారు.

గోకర్నేశ్వరరావుకు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): లయన్స్ ఇంటర్నేషనల్ అంజలి లయన్స్ క్లబ్ సభ్యులు వీరంకి గోకర్నేశ్వరరావుకు సత్కరించారు. అప్రిషియేట్ అవార్డ్ వచ్చిన సందర్భంగా అంజలి లయన్స్ క్లబ్ కోశాధికారి లయన్ డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్, లయన్ కొండాయగుంట రాము, పోతుల విల్సన్‌రాజు తదితరులు గోకర్నేశ్వరరావు సత్కరించి, అభినందించారు. లయన్స్ క్లబ్ సభ్యులుగా అనేక సేవ కార్యక్రమాల్లో పాల్గొని అంజలి లయన్స్ క్లబ్ ఖ్యాతిని పెంచారని సీనియర్ లయన్స్ నాయకులు కొల్లూరి, క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వై.సుధాకర్ బాబు అభినందలు తెలియజేశారు.

పేదలకు అండగా దేవినేని ట్రస్ట్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : దేవినేని చారిటబుల్ ట్రస్ట్ పేద ప్రజలకు అండగా నిలబడుతూ వారి స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం అందించటంతో పాటు వారు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు తోపుడు బళ్లు, టిఫిన్ బళ్లు, ఇస్త్రీ బళ్లు, ఇస్త్రీ పెట్టెలను అందిస్తూ వారికి చేదోడువాదోడుగా నిలుస్తోందని నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ అన్నారు. వైసీపీ తూర్పు నియోజక వర్గం ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ చేతుల మీదుగా రామలింగేశ్వర నగర్ 15వ డివిజన్‌కి చెందిన పొందూరి నరసింహారావు ఉపాధి నిమిత్తం శనివారం ఇస్త్రీ పెట్టెని అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధి దారుడు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినికిడి లోపం శాపం కాదు

మథర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వినికిడి లోపం అనేది శాపం కాదని, ఈ లోపం ఉన్నవాళ్లు కలత చెందవద్దని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. వినికిడి యంత్రాల సహాయంతో ఈ బాధ నుంచి ఉపశమనం పొంది అందరిలాగే జీవించవచ్చని పేర్కొన్నారు. మదర్ థెరిస్సా చారిటబుల్ రూ.4.42లక్షలతో సమకూర్చిన వినికిడి యంత్రాలను స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శనివారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి శరీరంలోని పంచేంద్రియాలలో అన్ని సమాన స్థాయిలో పనితీరు కనపర్చకపోవటమనేది జన్యుపరమైన లోపమన్నారు. సామాజిక దృక్పదంతో మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. గతంలో కూడా రాష్ట్ర వ్యాప్తంగా విభిన్న ప్రతిభావంతులకు కాలీపర్స్, ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరస్సా సొసైటీ అధ్యక్షులు వైఎస్‌జే మోజేష్, ఉపాధ్యాక్షులు వై.ఐజాక్, కార్యదర్శి ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈనెల 20వ తేదీన స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబందిత అధికారులను ఆదేశించారు. ఐజీఎం స్టేడియంలో సెమీ క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లును కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేడుకలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, వివిధ చెర్చి ఫాదర్లు, క్రైస్తవ మత పెద్దలతు, సంఘు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ వేడుకలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చౌకర్యాలు కల్పించాలని, ప్రధాన వేదికను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలతని ఆదేశించారు. అధికారులు ఇందుకు సంబందించిన ప్రతి ఒక్కరినీ సమన్వయం చేసుకుని వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ ఇంతియా సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రకాశం బ్యారేజ్ రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల చేసిన మేయర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపర్చేందుకు స్థానిక ప్రకాశం బ్యారేజ్ రిజర్వాయర్లో శనివారం నగర మేయర్ భాగ్యలక్ష్మి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపర్చేందుకు రిజర్వాయర్లో మత్స్యసంపద ఉత్పత్తి, ఉత్పాదకత పెంచటానికి రాష్ట్ర ప్రభుత్వం మత్స శాఖ ప్రకాశం బ్యారేజ్ రిజర్వాయర్‌లో 10 లక్షల చేప పిల్లల విడుదల చేశారని, డిసెంబర్ 18వ తేదీన సూరయపాలెంలో 5.7లక్షలు, ఇబ్రహీంపట్నంలో 9.8 లక్షల చేప పిల్లలు విడుదల చేస్తారన్నారు. ఇలా చేప పిల్లలను రిజర్వాయర్లో విడుదల చేయటం ద్వారా సహజంగా ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదకు తోడు విడుదల చేసిన చాపలు కూడా పెరిగి రిజర్వాయర్‌లో, నదిలోను మత్ససంపద వృద్ధి చెందుతుందన్నారు. పీఎం మత్స్య సంపద యోజన పథకం ద్వారా జిల్లాకు 25.5లక్షల చేప పిల్లలను మంజూరు చేశారని, లబ్ధిదారుని వాటా కింద ప్రభుత్వం తణుకు, నరసాపురం, మోటూరు, పెనమలూరు క్షేత్రాల్లో ఉత్పత్తి చేసిన 15.30లక్షల చేప పిల్లలను, ప్రైవేట్ సీడ్ ఫామ్ నుండి కొనుగోలు చేసిన 10.20లక్షల చేప పిల్లలను రిజర్వాయర్‌లో విడుదల చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా సహజంగా ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదతో పాటు విడుదల చేసిన చాపలు పెరిగి మత్స్య సంపద వృద్ధి చెందుతుందని, దీని వల్ల మత్స్యకారులకు లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రకాశం బ్యారేజ్‌లో ఉన్న తొమ్మిది మత్స్య సహకార సంఘాల సభ్యులకు, కుటుంబాలు, 860 లైసెన్స్ దారులు లబ్ధి పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ ఆంజనేయ ప్రసాద్, రహమతున్నీసా, తహసీల్దార్ జాహ్నవి, మత్స్య శాఖ డీడీ పెద్దిబాబు, ఏడీసీ చక్రాణి, ఎఫ్‌డీఓ అఖిల, వీఎఫ్‌ఏ డిలియా రామారావు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్ & సీవీఆర్ కళాశాలలో

వికసిత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలలో శనివారం నిర్వహించారు. నవభారత నిర్మాణంలో అమృతకాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై పీఎం సందేశాన్ని ప్రజలు తిలకించారు. పదేళ్లలో నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను తెలిపే వీడియోను ప్రదర్శించారు. మేరీ కహానీ మేరీ జుబానీలో భాగంగా వివిధ పథకాల ప్రయోజనంపై లబ్ధిదారులు తమ అభిప్రాయాన్ని వివరించారు, పబ్లిక్ టాయిలెట్స్ వాడకం మీద ప్రజలకు అవగాహన కల్పించారు. ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐఈసీ) వాహనం ద్వారా ఆయుష్మాన్ భారత్, పీఎం జన్ ఆరోగ్య యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్ల ద్వారా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి హెల్త్ కార్డులను పంచారు. దేశవ్యాప్తంగా నవంబర్ 15 నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరుగుతుందని, ప్రతి పేదవాని అభివృద్ధికీ అన్ని సదుపాయాలూ అందించాలనే ఉద్దేశంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం కిసాన్ తదితర 17 పథకాలకు సంబంధించి ఊరూరా అవగాహన కల్పించారు. అనంతరం నగర పాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ సిబ్బంది, పబ్లిక్ టాయిలెట్ల ఉపయోగంపై అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయరాదని, పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించాలని. స్వచ్ఛభారత్ మిషన్‌గా నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్‌లను గుర్తించటానికి గూగుల్ ద్వారా తెలుసుకోవచ్చని, పబ్లిక్ టాయిలెట్‌ని ఉపయోగించడమే కాకుండా ఉపయోగించిన తర్వాత పరిశుభ్రంగా ఉంచటంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీరామ్, సెంట్రల్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ వెంకట్, జిల్లా బీజేపీ ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ మురళి, మాచవరం మండలం బీజేపీ అధ్యక్షులు శ్రీనివాసులు, ఎన్టీఆర్ జిల్లా వికసిత్ భారత్ కో-ఆర్డినేటర్ రాజు, గోవింద్ విజయవాడ నగర పాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ కో-ఆర్డినేటర్ డా.బాబు శ్రీనివాసన్, స్వచ్ఛ సర్వేక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగిన అన్నదానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డలో 23 వ వారం అన్నదానం కొనసాగింది. డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్రబృందం ఆధ్వర్యంలో వంతెన సెంటర్‌లో గల కోనసీమ కొబ్బరి అన్నం ప్రాంతంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 23 వ వారం పూర్తి అయ్యింది. అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు ఆర్థిక సహకారంతో ఈ రోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 200 మంది నిరుపేదలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బొప్పన బాబు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గాజుల శంకరరావు, అప్పికట్ల తారకరామ్, తోట ఆంజనేయులు జనసైనికులు వారి సేవలందించారు.

నేటి నుండి ధనుర్మాస ఉత్సవాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 17 వ తేది ఆదివారం నుండి ధనుర్మాసం ప్రారంభం అవుతున్నట్లు విష్ణాలయం అర్చకులు శనివారం తెలిపారు. ఈ మాసం మహా విష్ణువుకి అత్యంత ప్రీతికరమైన మాసమని ధనుర్మాసమంతా విష్ణుపారాయణాలతో దేవాలయాలు మారుమ్రోగుతాయని మార్గశిర మాసంలోనే ధనుర్మాసం జరుగుతుందన్నారు. మాసాల్లో మార్గశిరాన్ని నేనే అని విష్ణుమూర్తి స్వయంగా చెప్పుకున్నారంటే ఈ మాసానికి ఉన్న విశిష్టత అర్థం అవుతుందని, మార్గశిరం విశిష్టత మార్గశిరం అంటే మార్గాలలో శ్రేష్టమైనది అని అర్థం. మార్గంలో సాధనం అనగా ఉపాయాల్లో గొప్పది. మార్గం అనగా కర్మయోగం, భక్తి యోగం, జ్ఞాన యోగం, కార్తీకేయుడు, ఖాలభైరవుడు, దత్తత్రేయుడితో పాటు భగవత్ గీత అవతరించింది కూడా ఈ మాసమే కావడం విశేషం. మార్గశిర మాసం శ్రీ కృష్ణ తత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ మాసంలో లక్ష్మీదేవిని నారాయుడిని తులసితో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని, శాస్త్రాలు చెబుతున్నాయన్నారు. ధనుర్మాస విశిష్టత మార్గశిర మాసంలో ధనురాశిలోకి సూర్యుడు ప్రవేశించి మకరరాశిలో జరిగే కాలాన్ని ధనుర్మాసం అంటారు. విష్ణువుకు ప్రీతిపాత్రమైన ధనుర్మాస ఉత్సవాన్ని వైష్ణవులు ఎంతో పవిత్ర మాసంగా భావిస్తున్నారు. డిసెంబర్ 17 వ తేది నుండి జనవరి 14 వ తేది గోదాదేవి కళ్యాణంతో ముగుస్తుందన్నారు. ధనుర్మాసం మొత్తం ఆధ్యాత్మికతతో ముడిపడి ఉంటుందని, తెలుగు సంస్కృతిలో ధనుర్మాసం ఒక భాగం అని, నెల పాటు వైష్ణవ ఆలయాల్లో విశిష్ట పూజలు నిర్వహించి తిరుప్పావై పఠనం, గోదాకళ్యాణం, అండాలమ్మ పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ 30 రోజులు తిరుమలలో వెంకటేశ్వర స్వామి వారికి సుప్రభాతం బదులుగా తిరుప్పావై పటిస్తారంటే ఈ మాసానికి ఎంత పవిత్ర ఉందో తెలుసుకోవచ్చన్నారు. జరిగే ఆగమ శాస్త్ర కైంకరయాలలో ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు కలిసిన అంశాల్లో ధనుర్మాసం ఒకటని, ఈ మాసంలో ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహంతో పాటు దరిద్రం దూరమవుతుందని భక్తుల నమ్మకం. గోధా దేవి ఆవిర్భావం రోజుకి ఒక పాశురం చొప్పున 30 రోజులు 30 పాశురాలు పాడి గోధా దేవి ఆ రంగనాధునిలో ఐక్యమైపోయింది. ఉత్తర ద్వార దర్శన భాగ్యం పరమపవిత్రమైన ధనుర్మాసంలో ప్రత్యేకమైన రోజు ముక్కోటి ఏకాదశి. ఈ రోజునే అన్ని వైష్ణావాలాయాల్లో ఉత్తర ధ్వార దర్శనం ఉంటుంది. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వారికి పునర్జన్మ ఉండదని పురానాలు చెబుతున్నాయి. ఈ మాసంలో నెల రోజుల పాటు బ్రహ్మ ముహూర్తంలో పారాయణం చేసిన వారు దైవానుగ్రహానికి పాత్రులగుట తథ్యం అని, శాస్త్ర ప్రవచనం తెలుపుతుందన్నారు.

చదువుతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-అవనిగడ్డ : చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని పులిగడ్డ గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులు ఎస్.టి.పి కుమార్ చెప్పారు. శుక్రవారం గురుకుల పాఠశాల ఆవరణలో విద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించి విద్యా సంవత్సరంలో ఏ విధంగా ముందుకు వెళ్ళాలి తదితర అంశాలను చర్చించారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ దిశగా అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్యతోనే ఏదైనా సాధించవచ్చని ప్రధానాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.